# జలజీవని

# కార్యక్రమంలో విఎల్ఏ పాత్ర

శిక్షణ మాడ్యూల్

వాసన్

డిసిబిసి

నల్లగొండ

**ఉద్దేశం:**

గ్రామ జీవనోపాధుల కార్యకర్తలకు జలజీవని కార్యక్రమం, గ్రామస్థాయి సంస్థలు, విఎల్‌ఏ విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించుట.

## విషయాలు

- పరిచయాలు, శిక్షణా కార్యక్రమ ఉద్దేశాలు
- అప్పుల విశ్లేషణ
- పేదరిక విశ్లేషణ, పేదలకు అభివృద్ధిలో అవకాశాలు
- సహజ వనరులు, సమస్యలు, ప్రభావాలు, అవకాశాలు
- జలజీవని ఉద్దేశాలు
- సహజవనరుల అభివృద్ధి, నిర్వహణలో సంస్థాగత ఏర్పాట్లు
- వాటర్‌షెడ్ కార్యక్రమంలో బృందాలు, సంస్థలు, ఏర్పడే విధానం, కార్యక్రమాలు
  - మంచి బృందం / బృందాలు ఎలా ఉంటాయి? వాటి లక్షణాలు
  - మంచి బృందాలు తయారు చేయటంలో విఎల్‌ఏ పాత్ర

## సమయం: 3 రోజులు

**టార్గెట్ గ్రూపు: గ్రామ జీవనోపాధుల కార్యకర్తలు (విఎల్‌ఏ)**

## సెషన్ 1

**పరిచయాలు, శిక్షణ కార్యక్రమం ఉద్దేశం 45 నిమిషాలు**

**ఉద్దేశం:**

1. శిక్షణార్థుల పరిచయాలు
2. ఒకరితో ఒకరు కలసి మెలిసే విధంగా, స్నేహపూరిత వాతావరణం కల్పించటం

**పద్ధతి: ఆట ద్వారా**

**ఆట వివరణ:**

ప్రతి వ్యక్తి తన పేరు ఒక కాగితంపై రాసి, గది మధ్యలో ఉంచాలి. ఈ కాగితాలని కలపాలి. వాటిలో నుంచి అందరూ ఒక్కొక్క కాగితం తీసుకోవాలి. తనకు వచ్చిన కాగితంపై రాసిఉన్న పేరుగల వ్యక్తి ఎవరు - అని ప్రతి ఒక్కరూ తెలుసుకొనే ప్రయత్నం చేయాలి. ఈ విధంగా అందరినీ అడుగుతూ ఆ వ్యక్తిని గుర్తించాక, పరస్పరం పరిచయాలు చేసుకోవాలి. తరువాత ఫెసిలిటేటర్ అందరినీ గుండ్రంగా కూర్చోమనాలి. ఎవరో ఒకరు, తనకు పరిచయమైన వ్యక్తి వివరాలు అందరికీ చెప్పాలి. ఆ తర్వాత ఆ వ్యక్తి కూడా తనకు పరిచయమైన ఇంకో వ్యక్తి వివరాలు చెప్పాలి. ఈ విధంగా ఒక పరిచయాల మాల మొదలవుతుంది.

కావలసిన మెటీరియల్: కాగితం ముక్కలు, కార్డ్స్, స్కెచ్ పెన్నులు

**ముఖ్య ప్రశ్నలు:**

1. మీ పేరు, ఊరు, ఏం చదువుకున్నారు, మీ అభిరుచులు ఏమిటి?

జవాబులు: పేరు, ఊరు, ఏం చదివారు, కుటుంబ వివరాలు, అభిరుచులు వగైరా మాట్లాడుకుంటారు.

సమయం: 25 సభ్యుల బృందానికి ఇంచుమించు 45 నిమిషాలు

**ఫెసిలిటేటర్‌కి సూచనలు:**

1. అందరూ నిర్భయంగా, అందరితో మాట్లాడుతున్నరా లేదా అని గమనించాలి. ఎవరికైనా సంకోచంగా ఉంటే కొంచెం ప్రోత్సాహించాలి.
2. ఎవరైనా, మంకు పట్టుతో కలవకుండా ఉంటే ఎక్కువ వత్తిడి చేయవద్దు.
3. ఆట వివరాలు, నియమాలు చెప్పేటప్పుడు పరిచయాలలో కొంత ఆసక్తి కలిగించిన విషయాలు, వారు చదివిన పుస్తకం గురించో, వారికి నచ్చిన వ్యక్తి గురించో తెలుసుకొమ్మని, ఆ తర్వాత వాటి గురించి అందరికీ చెప్పమని సలహా యివ్వండి.

వాసన్

# సెషన్ - 2

**అప్పుల విశ్లేషణ, వ్యవసాయ వివరాలు** **సమయం: 2 గం॥**

**ఉద్దేశం:**

సహజవనరులపై ఆధారపడిన బతుకుతెరువుల విశ్లేషణ చేయడం

**పద్ధతి: చిన్న గ్రూపుల చర్చ, ప్రజెంటేషన్**

కావలసిన మెటీరియల్: బ్రౌన్ షీట్లు, మార్కర్లు, అప్పుల విశ్లేషణ ఫార్మేట్స్

**వివరణ:**

గ్రూపు సభ్యులను చిన్న గ్రూపులుగా విభజించి ఒక్కొక్క గ్రూపుకు ఒక ఫెసిలిటేటర్ ఉండి అప్పుల విశ్లేషణ మరియు వ్యవసాయ వివరాలు వివరంగా బ్రౌన్‌షీట్‌పై వ్రాసి ప్రెజెంట్ చేయించాలి.

**అప్పుల విశ్లేషణలో తెలుసుకోవలసిన వివరాలు:**

| క్ర.సం. | సభ్యురాలి పేరు | నెల పొదుపు | ఎక్కడెక్కడి నుండి అప్పులు పొందారు | ఎన్ని సార్లు | ఎందు నిమిత్తం | వడ్డీ ఎంత? | షావుకారు వద్ద ఎంత? | సంఘం వద్ద ఎంత? | సమస్యలు | ప్రస్తుతం ఎంత అప్పు? |
|---|---|---|---|---|---|---|---|---|---|---|

**వ్యవసాయ వివరాలు:**

1. **ఎంత భూమి ఉంది.**
2. **ఏమి పంటలు పండిస్తున్నారు.**
3. **మందు పంచులు ఎక్కడ కొంటున్నారు**
4. **ఎంత రేటు?**
5. **రవాణా సౌకర్యాల గురించి**

**ఫెసిలిటేటర్ సూచనలు**

- **గ్రూపు చర్చలలో ప్రతి సభ్యురాలి వివరాలు తెలుసుకోవాలి.**
- **ప్రజంటేషన్ అనంతరం అప్పులు దేనికి సంబంధించి ఎక్కువ తీసుకుంటున్నారో రాసి పెట్టాలి.**
- **అప్పుల విశ్లేషణ, వ్యవసాయ వివరాలు, చర్చించిన ఉద్దేశం సభ్యులకు తెలియచేయాలి.**

**వాసన్**

# సెషన్ - 3

# పేదరిక విశ్లేషణ, పేదలకు అభివృద్ధిలో అవకాశాలు

సమయం: 1గంట

**ఉద్దేశం:**

పేదరికం అంటే ఏమిటి, పేదలంటే ఎవరు? పేదరికానికి గల కారణాలు, పేదలకు అభివృద్ధిలో అవకాశాలు ఎంతవరకు అందుబాటులో ఉన్నాయో తెలుసుకుంటారు

పద్ధతి: 80:20 ఆట, వివరణాత్మక లెక్చర్

**వివరణ:**

80:20 ఆట ఆడిన తరువాత పేదలకు అభివృద్ధిలోగల అవకాశాలను వివరించాలి.

**కీలక ప్రశ్నలు:**

1. పేదరికం అంటే ఏమిటి?
2. పేదలు అంటే ఎవరు? (ఏదేని ఒక గ్రామ పరిస్థితులో)
3. పేదరికానికి గల కారణాలేమిటి?
4. పేదలకు అభివృద్ధిలో ఎటువంటి అవకాశాలున్నాయి?

**సమాధానాలు:**

పేదరికం: ఎటువంటి ఆధారం లేని వారు, పేదలు బతుకుదెరువు లేకపోవడం పేదరికం

పేదరికానికి గల కారణాలు:

వనరులు లేకపోవడం

అవకాశాలు దొరకక పోవడం మొదలైనవి

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**

1. పేదరికం అంటే ఏమిటి? పేదలంటే ఎవరు? పేదరికానికి గల కారణాలను తెలుసుకొని ఉండాలి?
2. పార్టిసిపెంట్స్ చెప్పే విషయాలను ఆకలింపు చేసుకొని అన్ని అంశాలను క్రోడీకరిస్తూ సెషన్‌ని ముగించాలి.

# సెషన్ - 4

## సహజ వనరులు, సమస్యలు, ప్రభావాలు, అవకాశాలు

సమయం: మూడు గంటలు

**ఉద్దేశం:**

1. గ్రామ పరిస్థితులు / సమస్యలపై అవగాహన కల్పించడం
2. సమస్యలు కారణాలు గుర్తించడం, ప్రభావాన్ని అంచనా వేయడం
3. గ్రామ అభివృద్ధి క్రమంలో గ్రామస్తులందరూ కలిపి సామూహికంగా/ ఉమ్మడిగా చేపట్టిన కార్యక్రమాలు / అనుభవాలు గుర్తు తెచ్చుకోవడం / వాటిని విశ్లేషించడం

పద్ధతి: ప్రోబ్లమ్ ట్రీ ఎనాలిసిస్ , గ్రూప్ చర్చ / ప్రజెంటేషన్

**వివరణ:**

శిక్షణార్థులను ఐదు గ్రూపులుగా విభజించాలి. వీటిలో ఒక గ్రూపును భూమి (వ్యవసాయం, ఉమ్మడి వనరులు, అడవులు) సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటిలో ముఖ్య కారణాలు, వాటివల్ల ప్రభావంపై చర్చించమని అడగాలి. ఇంకో గ్రూపును నీరు ( తాగునీరు, సాగునీరు)కి సంబంధించిన అంశాలపై చర్చించమని కోరాలి. మూడో గ్రూపును పశువులు / జీవ సంపద సమస్యలు, కారణాలు, ప్రభావం వంటి అంశాలు చర్చించమని అడగాలి. మిగతా రెండు గ్రూపులు వారి గ్రామంలో ఉమ్మడిగా చేపట్టిన పనులు, వాటివల్ల కలిగిన ఫలితం వంటి అంశాలపై చర్చించమని కోరాలి.

ఒక్కో గ్రూపు అరగంట సేపు చర్చ జరపాలి. చర్చల సారాంశాన్ని మిగతా అందరికీ వివరించాలి.

**మెటీరియల్:**

1. గ్రూపు చర్చల్లో వచ్చిన సారాంశాన్ని క్రోడీకరిస్తూ, భూమి, నీరు, అంశాలకు సంబంధించిన సంబంధాలను వివరించే బుక్‌లెట్/బ్రోచర్ ఇవ్వవచ్చు
2. చార్ట్, మార్కర్స్,

**కీలక ప్రశ్నలు/ సమాధానాలు:**

1. మీ గ్రామంలో భూమి, నీరు, పశు సంపదకు సంబంధించిన సమస్యలు, కారణాలు, వాటివల్ల కలిగిన ప్రభావం ఏమిటి?
2. మీ గ్రామంలో అందరూ కలిసికట్టుగా చేపట్టిన పనులేమైనా వున్నాయా? వాటివల్ల కలిగిన లాభం/నష్టం వివరించండి
3. ఊళ్లో అందరూ కలిసి పనిచేసుకోవడానికి వున్న అవకాశాలేమిటి? (సమాధానాలు గ్రూప్ చర్చల్లో వస్తాయి)

**ఫెసిలిటేటర్‌కు సలహాలు:**

1. శిక్షణార్థులు ఏదైనా ఒక గ్రామం గురించి మాత్రమే చర్చించాలని చెప్పాలి.
2. సమస్యల గుర్తింపులో శిక్షణార్థులు సహజ వనరులకు సంబంధించిన అంశాలపై మాత్రమే దృష్టి నిలిపేటట్టు చూడాలి.
3. ఇందులో గ్రూపు చర్చలు రెండు పద్దతుల ఆధారంగా జరుగుతుంది. ఆ రెండు పద్ధతులపై అవగాహన కలిగివుండాలి.

# సెషన్ - 5

## జలజీవని ఉద్దేశాలు

సమయం : 45 నిమిషాలు

**ఉద్దేశం :**

జలజీవని కార్యక్రమ ఉద్దేశాలను తెలుసుకోవడం

పద్ధతి: వివరణాత్మక లెక్చర్

**వివరణ:**

పార్టిసిపెంట్స్‌ను వారికి తెలిసిన కార్యక్రమాల ఉద్దేశాల గురించి అడుగుతూ (ఉదా: డ్వాక్రా కార్యక్రమం) అలాగే జలజీవని కార్యక్రమానికి గల ఉద్దేశాలను తెలియచేయాలి.

కావలసిన మెటీరియల్ : మార్కర్స్, బోర్డు, ఫ్లాష్ కార్డ్స్

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**

1. జలజీవని కార్యక్రమ ఉద్దేశాలు తెలుసుకొని ఉండాలి
2. పార్టిసిపెంట్స్‌కు తెలిసి ఉన్న కార్యక్రమం ద్వారా ఆరంభించాలి
3. పార్టిసిపెంట్స్ చేత మధ్య మధ్యలో విషయాలను (ఉద్దేశ్యాలను) బిగ్గరగా అనిపించాలి

# సెషన్ - 6

## సహజవనరుల అభివృద్ధి, నిర్వహణలో సంస్థాగత ఏర్పాట్లు

సమయం: 3 గంటలు

**ఉద్దేశం:**

సహజ వనరులను అభివృద్ధి పరచి, నిర్వహించుకోవటంలో వివిధ సంస్థలు వాటి పాత్ర, బాధ్యతలు గురించి తెలుసుకుంటారు.

**ఎ. వాటర్‌షెడ్ కార్యక్రమంలో బృందాల ఏర్పడే విధానం, బాధ్యతలు.**

**ఉద్దేశం:**

1. వాటర్‌షెడ్‌లో బృందాలు - స్వయం సహాయక సంఘాలు, వినియోగదారుల బృందాలు, సంఘ బంధం ఏర్పడే విధానం, విధులు, బాధ్యతలపై అవగాహన
2. వాటర్‌షెడ్ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడానికి చేసే విధానాలను రూపొందించడం.

**పద్ధతి:**

1. కేస్ స్టడీపై చర్చ, వివరణాత్మక లెక్చర్
2. రిఫరెన్స్: మొగులుకింది పల్లె కేస్ స్టడీ

**వివరణ:**

శిక్షణార్థులందరినీ ఐదు గ్రూపులుగా విభజించాలి. కేస్ స్టడీలోని ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించి మిగతా వారితో వాటిని పంచుకోవాలని కోరాలి. గ్రూప్‌లో చర్చకు ఒక్కొ గ్రూప్‌నకు 45 నిమిషాలు సమయం కేటాయించవచ్చు. సమాధానాలు క్రోడికరిస్తూ , ముందు సెషన్‌లో ప్రాధాన్యతలు, పనుల పరంగా పెట్టుకున్న నియమాలను వాటిలో అన్వయిస్తూ, వాటర్‌షెడ్‌లోని వివిధ బృందాల, వాటిలో ఏర్పడే కమిటి గురించి వివరించాలి. వీటి ఆధారంగానే బృందాలు, కమిటి బాధ్యతలను వివరించే ప్రయత్నం చేయాలి.

మెటేరియల్: వాటర్‌షెడ్‌లో సంస్థాగత ఏర్పాట్లపై బ్రోచర్, చార్టు, మార్కర్స్.

**కీలక ప్రశ్నలు :**

1. వాటర్‌షెడ్ కార్యక్రమంలో ఏయే బృందాలు వుంటాయి? వాటి పాత్ర ఏమిటి?

**సమాధానాలు:**

1 వాటర్‌షెడ్ వనరులపై ప్రత్యక్షంగా ఆధారపడిన వారిని వినియోగదారుల బృందాలుగా ఏర్పాటు చేయవచ్చు. (ఉదా: ఉమ్మడి వనరులపై గడ్డి పెంపకం చేపట్టే మహిలలు, చెరువుల్లో చేపల పెంపకం దార్లు, భూమి కల్గిన రైతులు, వాటర్‌షెడ్ వనరులపై పరోక్షంగా ఆధారపడిన వారు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాట చేయవచ్చు. (వృత్తి పనులు)

2. వాటర్‌షెడ్ కార్యక్రమాలు నిర్వర్తించడానికి గ్రామంలో వున్న సంఘ బంధం కార్యక్రమాన్ని అమలుపరుస్తుంది. ప్రతి బృందం వారు ఆధారపడిన వనరుల సంబంధించిన ప్రణాళికలు చేసుకుంటున్నారు. తగిన కార్యక్రమాలు అమలు చేస్తారు. వనరుల సమర్థ యాజమాన్యనికై పాటుపడతారు.

**ఫెసిలిటేటర్‌కు సలహాలు:**

1. గైడ్‌లైన్స్ ఆధారంగా వాటర్‌షెడ్ బృందాలు, సంఘ బంధం పాత్ర తెలిసుండాలి
2. గ్రూపులో అన్ని వర్గాల ప్రతినిధులు వుండేట్టు చూడాలి.

# సెషన్ - 7

## మంచి/పటిష్టమైన సంఘాల లక్షణాలు

**ఉద్దేశం:**

మంచి బృందాలు ఎలా ఉంటాయి, వాటి లక్షణాలను తెలుసుకుంటారు

**పద్ధతి: బ్రెయిన్ స్టార్మింగ్**

కావలసిన మెటీరియల్ : కార్డు, మార్కర్స్, మంచి సంఘం లక్షణాలు

**వివరణ:**

పార్టిసిపెంట్స్ అందరిని ఉద్దేశించి ఈ కింది ప్రశ్నలడగాలి

1. మీరు చూసిన మంచి గ్రూపులేమిటి?
2. వాటికి ఏయే లక్షణాలున్నాయి?

3. ఆ లక్షణాలు ఎలా వచ్చాయి?

ఈ ప్రశ్నలు అడుగుతూ సమాధానాలు రాబట్టిన తరువాత మంచి/పటిష్టమైన సంఘాల లక్షణాలను వివరిస్తూ కొన్ని ఉదాహరణలతో చెప్పి సెషన్ ముగించాలి.

**ఫెసిలిటేటర్‌కు సలహాలు:**

1. మంచి గ్రూపు లక్షణాలు తెలిసి ఉండాలి
2. అందరూ మాట్లాడే విధంగా ప్రోత్సహించాలి
3. మంచి గ్రూపు కావడానికి తోడ్పడిన అంశాలను చర్చింపచేయాలి

# సెషన్ - 8

## మంచి గ్రూపులు/బృందాలు ఏర్పరచడంలో విఎల్‌ఏ పాత్ర

**ఉద్దేశం:**

గ్రామ జీవనోపాధుల కార్యకర్త వారి విధులు, బాధ్యతలను తెలిసుకుంటారు

పద్ధతి: బ్రెయిన్ స్ట్రామింగ్ / గ్రూపు చర్చ ప్రజెంటేషన్

కావలసిన మెటీరియల్: కార్డ్సు, మార్కర్స్, చార్ట్స్

**వివరణ:**

పార్టిసిపెంట్స్‌నందరిని చిన్న గ్రూపులుగా విభజించి మంచి గ్రూపులుగా తయారు చేయడంలో విఎల్‌ఏ పాత్ర ఎలా ఉండాలి అనేది చర్చించాలి, ఆ తరువాత ప్రజంట్ చేయమని అడగాలి దీనిద్వారా వారి పాత్ర వారికే తెలుస్తుంది.

**ఫెసిలిటేటర్‌కు సలహాలు:**

విఎల్‌ఏ పాత్రపై అవగాహన ఉండాలి

అందరి అభిప్రాయాలు చెప్పమనాలి

# సెషన్ - 9

క్రోడీకరణ ముగింపు

జరిగిన విషయాలన్నింటి క్రోడీకరిస్తూ, ఫీడ్‌బ్యాక్ తీసుకొని ట్రైనింగ్‌ను ముగించాలి.

- - -

**వాసన్**

# జల జీవని ముఖ్య ఉద్దేశాలు:

- ఉత్తమ విద్య, సమాచారం, సాంకేతికవిజ్ఞానం, శిక్షణ, పోషణ అందుబాటులో తీసుకురావడం, మెరుగుపరచటం
- పరస్పర సహాయక పద్ధతులతో కూడిన సామాజిక వాతావరణాన్ని కల్పించుట
- నిరంతర అందుబాటు, మంచి నిర్వహణతో సహజ వనరులను పెంపొందించుట
- మౌళిక వసతులు, సంస్థలను ఎక్కువ అందుబాటులో ఉంచటం
- ఆర్థిక వనరులను భద్రతతో అందుబాటులో ఉంచటం
- అందరికీ సమానమైన అందుబాటుతో కూడిన పోటీ మార్కెట్‌ను, బహువిధాలైన జీవనోపాధులను పెంపొందించుకొనుటకు విధానాలను సంస్థాగత వాతావరణాన్ని కల్పించుట

జీవనోపాధిని ఈ కింది విధంగా నిర్వచించవచ్చు

"సహజంగా బతకడానికి అవసరమైనటువంటి సామర్థ్యాలు, ఆస్తులు (భౌతిక, సామాజిక) కార్యక్రమాలను కల్గి ఉండటాన్ని జీవనోపాధి అనవచ్చు".

## సుస్తిరం అవ్వాలంటే

"సహజ వనరులు క్షీణించకుండా మానవ జీవితంలో ఎదురయ్యే ఆకస్మిక వ్యతిరేక పరిస్థితులను, ఒత్తిడిలను ప్రస్తుతం, భవిష్యత్తులో తట్టుకొనే శక్తి, సహజ సంపదలను, ఆస్తులను సమర్ధవంతంగా నిర్వహించగలిగితే అది సుస్థిరం అవుతుంది.

**వాసన్**

# మంచి సంఘ బంధం

- సమావేశం గుండ్రంగా కూర్చొని చేస్తారు
- సమావేశంలో అందరూ పాల్గొంటారు, అందరూ మాట్లాడతారు. (కట్టుబాటు ద్వారా)
- నెలానెలా అనుకున్న రోజున, అనుకున్న సమయానికి, అనుకున్న స్థలంలో కమిటీ మీటింగ్ జరుపుకుంటారు.
- ప్రతి మూడు నెలలకొకసారి గ్రామ సంఘం జనరల్ బాడీ సమావేశం జరుపుకుంటారు
- సమావేశంలో పొదుపు, అప్పుల గురించి నిర్ణయాలు చేస్తారు
- సంఘానికి ఒక పేరు వుంటుంది. సంఘం పేరు మీదనే బ్యాంకులో అకౌంట్ వుంటుంది
- సంఘానికి అధ్యక్షురాలు, సెక్రటరీ, కోశాధికారి ఉంటారు
- ప్రజాస్వామ్యయుతంగా అందరూ కలసికట్టుగా నిర్ణయాలు చేస్తారు.
- నెలనెలా పొదుపు క్రమం తప్పకుండా చేస్తారు. (కట్టుబాటు ద్వారా)
- ప్రతి అప్పుమీద వడ్డీ వుంటుంది
- అప్పు ఇచ్చే ముందు కారణాలను, పెట్టుబడి పెట్టే కార్యక్రమంను సాధ్యాసాధ్యాలను లాభనాటి బేరీజు (అంచనా వేస్తారు)
- అప్పునెల కిస్తులు క్రమం తప్పకుండా వసూలు చేస్తారు (కట్టుబాటు ద్వారా)
- పైసల లావాదేవీలు కోశాధికారి ద్వారానే జరుగుతాయి
- కోశాధికారి ఆధ్వర్యంలో సంఘునిధికి ఒక పైసల పెట్టె ద్వారా (తాళం, చెవితో సహా) రక్షణ
- సంవత్సరానికి ఒకసారి లీడర్లు మారుతుంటారు
- గ్రామ సంఘానికి ఒక యానిమేటర్‌ను (గౌరవ వేతనంతో) పెట్టుకుంటారు
- గ్రామ సంఘం ప్రతి సమావేశం మినిట్స్ రాసుకుంటారు. అలాగే నగదు పుస్తకం, సాధారణ లెడ్జర్, గ్రూపు పాసు పుస్తకం రాయించుకుంటారు. పై అన్ని పుస్తకాలు క్రమం తప్పకుండా మీటింగ్ సమయంలోనే యానిమేటర్ ద్వారా కోశాధికారి ద్వారా పూర్తిగా రాయించుకుంటారు.
- ప్రతి సంఘానికి సంఘ పొదుపు, గ్రామ సంఘ నిధి, పొదుపు / అప్పుల సమాచారం తెలిసి వుంటుంది.

- గ్రామ సంఘంలో నుండి ఎవరైన వదిలి వెళ్లాలంటే ఎలాంటి నియమ నిబంధనలు వుండాలో ముందే నిర్ణయించుకుంటారు.
- గ్రామ సంఘం మండల మహిళా సమైఖ్యకు సభ్యత్వ రుసుం కట్టి సమైఖ్యలో సభ్యత్వం తీసుకుంటుంది.
- గ్రామ సంఘం కమిటీ వారు శిక్షణ పూర్తి చేసుకుంటారు
- కనీసం నాలుగు సాంఘిక సమస్యలు, అభివృద్ధి పనులు అమలు చేస్తారు. (ఉదా: అక్షరాస్యత, పిల్లల స్కూలు, తాగునీటి నిర్వహణ, జన్మభూమి, పెరటితోట (కిచెన్ గార్డెన్), మద్య నిషేధం, వాటర్‌షెడ్, శ్రమదానం, (ఎ.ఎన్.ఎం./ఎం.పి.హెచ్.డబ్ల్యు) సేవలు మొదలైనవి
- గ్రామం సంఘం, ఏడాదికొకసారి పుట్టిన రోజు వేడుక జరుపుకుంటుంది.
- ఫెసిలిటేటర్ (బయటి వ్యక్తి) లేకున్నను గ్రామం సంఘం క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించుకుంటుంది.
- గ్రామ సంఘంలో సభ్యులందరూ సంతకాలు చేయగలరు. అంకెలు వ్రాయను మరియు గుర్తుపట్టడం జరుగుతుంది
- సంఘంలో సభ్యుల మధ్య ఐక్యత, సహకారం కొట్టొచ్చినట్లు కనబడుతుంది.
- గ్రామ సంఘంలోని సభ్యురాళ్లు మైక్రో ఎంటర్‌ప్రైజెస్, వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలలో అవసరమైన నైపుణ్యతలను గుర్తించి మెరుగుపరుచుకొని, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు.
- జీవనోపాధులకవసరమైన వనరులను గుర్తించి, అభివృద్ధి, నిర్వహణ చేపట్టుట ద్వారా సుస్థిర జీవనోపాధులను కల్పించుకుంటారు.
- సాముదాయక వనరులను గుర్తించి, అభివృద్ధిపరచి, వాటి నిర్వహణకై నిరుపేదలను గుర్తించి, వారికి వినియోగ హక్కులు కల్పించుటకు కృషి చేస్తారు.
- గ్రామ సంఘంలోని గ్రూపులు, గ్రామ సంఘం క్రమపద్ధతిలో భాగస్వామ్య అంచనా ద్వారా స్వయం పర్యవేక్షణ చేసుకుంటారు.
- సంఘ మిత్రులకు అవసరమైన శిక్షణలు ఇప్పించుకొని, వారి సేవలను వినియోగించుకుంటారు.

## వాటర్‌షెడ్‌లో సంఘాలు

1. **సంఘ బంధం**
2. **స్వయం సహాయక గ్రూపులు**
3. **వినియోగదారుల బృందాలు,**

పైన పేర్కొన సంఘాలు ఏర్పడతాయి

ఈ వాటర్‌షెడ్ కార్యక్రమాల ద్వారా ఎక్కువగా భూమికలిగిన వాళ్ళే లబ్దిపొందడం జరిగింది. భూమిలేని వారు, వారికి తగినంత ప్రాధాన్యత కాని, ఉపయోగంకాని జరగకపోవడం వలన భూమిలేని పేదలు ముఖ్యంగా మహిళలకు జీవనోపాధులను కల్గించే నిమిత్తం ఈ  కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానమైన పాత్ర గ్రామ సంఘం నిర్వహించాలని గ్రామ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

## గ్రామ సంఘం

గ్రామంలో ఏర్పడిన స్వయం సహాయక గ్రూపుల అన్నింటిని కలిపి గ్రామం సంఘంగా ఏర్పడటం జరిగింది. ఈ సంఘంలో ప్రతి బృందం నుండి ఇద్దరు సభ్యుల చొప్పున గ్రామ సభ్యులలో కార్యనిర్వాహక సభ్యులుగా ఉంటారు. కార్యనిర్వాహక సభ్యుల నుండి 5 గురు సభ్యులను ఆఫీస్ బేరర్లుగా ఎంచుకుంటారు. వీరిలో అధ్యక్షులు, కార్యదర్శి, ఉపాధ్యక్షులు, కోశాధికారి, సహాయ కార్యదర్శిగా ఉంటారు.

## గ్రామ సంఘం ఎందుకు?

గ్రామ సంఘం గ్రామంలో గ్రూపులలోనిన పేదలను గుర్తించి వారి నైపుణ్యాలను పెంచటం ద్వారా వారి జీవన ప్రమాణాలను పెంచడం

## గ్రామ సంఘ నిర్మాణం

★ ప్రతి గ్రూపునుండి ఇద్దరు లీడర్లు గ్రామ సంఘానికి ప్రతినిధులుగా ఉంటారు. వీరు సర్వసభ్య ప్రాతినిధ్య సభ్యులుగా ఉంటారు.

★ ఈ ప్రాతినిధ్య సభ్యుల నుండి 5 గురి వ్యక్తులను కార్యవర్గ సభ్యులుగా (ఆఫీసు బేరర్లు) ఎన్నుకుంటారు. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, సహాయ కార్యదర్శి, కోశాధికారిగా బాధ్యతలు తీసుకుంటారు. ఎనిమేటర్ ఫెసిలిటేటర్ బాధ్యతలు తీసుకుంటారు.

**వాసన్**

## గ్రామ సంఘం విధులు, బాధ్యతలు

★ అతిపేద వారిని గుర్తించడం,

★ బృందాలుగా ఏర్పరచి, గ్రామ సంఘంలో సభ్యులుగా చేర్చుకొనుట

★ సంఘాల సమాచారాన్ని సేకరించి వాటి పనితీరుని పర్యవేక్షించంటం

★ సంఘాల రికార్డులను ఆడిట్‌తో పాటుగా సంఘం యొక్క లెక్కలను ఆడిట్ చేస్తుంది.

★ సంఘాలను బలోపేతం చేయుటకు కావలసిన శిక్షణలను అందించుట

★ పరిపతి సౌకర్యం అందిస్తుంది.

★ గ్రూపుల పనితీరును కార్యక్రమాలను పర్యవేక్షణ చేసి (మానటరింగ్) వాటి ప్రభావాలను అంచనా వేస్తుంది.

★ సామాజిక సమస్యలపై స్పందించుట

★ వివిధ శాఖలను సమన్వయ పరచి వాటి సేవలను సంఘ సభ్యులకు అందిస్తుంది.

★ ఉత్పత్తులకు మార్కెటింగ్ లింకేజిలను ఏర్పాటు చేస్తుంది.

★ గ్రామ స్థాయిలో సేవలను అందించుటకు సంఘం స్త్రీలను గుర్తించి వారికి తగిన శిక్షణలు ఇచ్చి వారి సేవలను వినియోగించుకుంటుంది.

★ ప్రతినెల క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజా స్వామ్య పద్ధతిలో నిర్ణయాలు చేసి కార్యక్రమాలు అమలు చేస్తుంది.

★ గ్రామ స్థాయిలో సమిష్టి భూముల అబివృద్ధికి, తిండి భద్రత, ఆరోగ్యం, పారిశుద్ధ్యం మరియు నీటి సంరక్షణ కార్యక్రమాలలో కమిటీగా ఏర్పడి గ్రామాభివృద్ధికి తోడ్పడుతుంది.

★ గ్రామ సంఘం ప్రతినిధులు, వారి గ్రూపుల జీవనోపాధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకుని తోడ్పడుతుంది.

**వాసన్**

# గ్రామ సంఘం ఆఫీసు బేరర్లు, విధులు, బాధ్యతలు

**అధ్యక్షురాలు**

- జనరల్ బాడీ మరియు కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి, సమావేశానికి అధ్యక్షత వహిస్తుంది. సమావేశం సక్రమంగా జరిగేటట్టు బాధ్యత తీసుకుంటుంది.
- కార్యవర్గం తీసుకున్న నిర్ణయాలను మరియు కట్టుబాట్లను అమలు పర్చడం
- బయటి సంస్థలతో సమావేశం అయినప్పుడు గ్రామ జీవనోపాదుల సంఘం తరపున ప్రాతినిధ్యం వహిస్తుంది.
- గ్రామ జీవనోపాదుల సంఘం, కార్యదర్శి కోశాదికార్లతో పాటు బ్యాంకు ఖాతాలో సంతకందారుగా ఉంటుంది.
- పి.ఐ.ఎ. స్థాయిలో సమావేశానికి తప్పనిసరిగా హాజరవుతుంది.
- బయట సంస్థలతో లింకేజి ఏర్పరుస్తుంది.

**కార్యదర్శి**

- గ్రామ జీవనోపాధుల సంఘం, లెక్కలు మరియు రికార్డులు, ఎప్పటికప్పుడు నమోదుఅయ్యేటట్లు చర్య తీసుకుంటుంది.
- సంవత్సరాంతానికి గ్రామ జీవనోపాదుల సంఘం లెక్కలు ఆడిటింగ్ చేయడానికి బాధ్యత తీసుకుంటుంది.
- ప్రతి నెల గ్రామ జీవనోపాదుల సంఘం మీటింగ్‌లో గ్రామ సంఘం జమా ఖర్చుల నివేదికను సమర్పిస్తుంది.
- అధ్యక్షురాలు మరియు కోశాధికారితో పాటు బ్యాంకులో సంతకందారుగా ఉంటుంది
- గ్రామ జీవనోపాదుల సంఘంనకు చెందిన అన్ని రకాల ఆస్థులకు బాధ్యత వహిస్తుంది
- సభ్య గ్రూపుల నుంచి వచ్చిన జీవనోపాది మద్దతు ప్రతి పాధనలను పరిశీలించి కమిటీకి సమర్పిస్తుంది.
- సభ్య గ్రూపుల బకాయి వివరములు కమిటీకి తెలియచేస్తూ తగిన చర్యలు తీసుకునేలా చూస్తుంది.

**కోశాధికారి:**

- గ్రామ జీవనోపాధల సంఘానికి వచ్చే అన్ని రకాలైన జమలు, చెల్లింపులు, వసూళ్ళు చేయడం, వాటి రశీదు తయారుచేసి ఇవ్వడం
- గ్రామ సంఘం ద్వారా జరిగే నగదు ఖర్చులు, ఇతరుకలు నగదు చెల్లింపులు, నగదు లావాదేవీలు మొత్తం కోశాధికారి చేతినుండి జరుగుతాయి
- గ్రామ జీవనోపాదుల సంఘం - ప్రతి నగదు, ఆర్థిక లావాదేవీలను రికార్డులోకి నమోదు అయ్యేటట్లుగా చర్య తీసుకుంటుంది.
- అధ్యక్షురాలు, కార్యదర్శితో పాటు బ్యాంకు ఖాతాలో సంతకందారుగా ఉంటుంది.

## సభ్య సంఘాల బాధ్యతలు

- జీవనోపాధుల మద్దతు కొరకు పేద సభ్యురాళ్ళను పావర్టీ ర్యాకింగ్ ద్వారా గుర్తించాలి. ఆదాయభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాలి. కొత్త గ్రూపులను ఏర్పాటు చేయటంలో, గ్రామ సంఘం కమిటీకి సహకరించాలి.

- క్రమం తప్పకుండా నిర్దిష్ట తేడా, సమాయాలలో సమావేశాలు జరుపుకోవాలి, గ్రామ సంఘం మీటింగ్‌లకు తమ గ్రూపు ప్రతినిధులు హాజరయ్యేటట్లు చూడాలి.
- గ్రామ స్థాయిలో ఉన్న సంఘ మిత్రుల సేవలను వినియోగించుకొనుటలో గ్రామ సంఘం మద్దతు తీసుకోవాలి.

- సాముదాయక వనరుల అబివృద్ధికి తిండి భద్రతా, ఆరోగ్య, పారిశుద్ధ్య మరియు నీటి సంరక్షణ కార్యక్రమాల అమలుకై విధిగా తోడ్పడాలి.

- గ్రామ సంఘం నుండి జీవనోపాధుల మద్దతు కొరకు పొందిన ఋణాలను విధిగా నిర్దిష్ట సమయంలో తిరిగి చెల్లించాలి.

# వాటర్‌షెడ్ కార్యక్రమంలో సెక్రటరీ విధులు, బాధ్యతలు

1. ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామ సభ ఏర్పాటుకు (వాటర్‌షెడ్ కమిటి, వాటర్‌షెడ్ అసోసియేషన్)ను సమావేశ పరచాలి.
2. వాటర్‌షెడ్ కమిటిని అవసరమయ్యేటప్పుడు సమావేశ పరుస్తుండాలి
3. కార్యాచరణ ప్రణాళిక తయారీలో సంబంధింత అధికారులకు సహయ పడుతుండాలి
4. పనులు అయిన వెంటనే కొలతలు తీసుకోవాలి
5. గ్రామ సభలో వాటర్‌షెడ్ కమిటి సమావేశంలో తీర్మానాలు తీసుకోవాలి.
6. రికార్డ్స్ వ్రాయాలి
7. అయిన పనులకు పేమెంట్ నిమిత్తం చెక్స్ వ్రాయాలి.
8. జమా ఖర్చులు ఎప్పటికప్పుడు వ్రాయాలి
9. వాటర్‌షెడ్ గ్రామంలోని అందరిని కలుపుకొని పోవాలి.
10. పనులు సక్రమంగా నాణ్యతతో జరిగేటట్లు చూడాలి
11. నివేదికలు తయారు చేయాలి
12. గ్రామ స్థాయిలో వాటర్‌షెడ్ కార్యాలయాన్ని నిర్వహించాలి
13. జరిగిన ఖర్చులకు ఆమోదం తీసుకోవాలి
14. డాక్యుమెంటేషన్ (ప్రతి పనిని) చేయాలి
15. క్షేత్ర పర్యటన శిక్షణా కార్యమ్రాలు నిర్వహించాలి
16. బ్యాంక్ పాస్ బుక్ అప్‌డేట్ చేయించాలి
17. వార్షిక నివేదికల తయారు చేయాలి.
18. డబ్ల్యు.డి.ఎఫ్. కేటగిరి వారిగా, పనులు వారిగా జమ చేయాలి
19. కొలతలు ప్రకారం పేమెంట్ చేయాలి
20. ప్రతి పనిని గ్రూపులు ద్వారా చేయించాలి.
21. మానవ వనరులను ఉపయోగించుకోవాలి
22. పేమెంట్‌కు ముందు వాటర్‌షెడ్ కమిటి తీర్మానం తీసుకోవాలి
23. అయిన పేమెంట్‌కు లబ్దిదారుల నుండి ఓచర్ తీసుకోవాలి
24. ప్రతి సంవత్సరం ఆడిట్ చేయించాలి.
25. మార్గదర్శక సూత్రాలు తూ.చా. తప్పకుండా పాటించాలి.

| సంవత్సరం | కార్యక్రమాలు / సమీక్షలు | పున: ప్రాధాన్యత |
|---|---|---|
| 1962-63 | నదీ పరివాహక ప్రాజెక్టులు | భారీ డ్యాంలలో పూడిక నియంత్రణ |
| 1970-71<br><br>నిధుల | గ్రామీణ పనుల కార్యక్రమం | కరువు పీడిత ప్రాంతాలలో కరువు నియంత్రణా చర్యల నిమిత్తం ఉపాధి అవకాశాలను పెంచే రీతిలో వినియోగం, కరువుతీవ్రతను తగ్గించే దిశగా ఆస్తుల రూపకల్పన |
| 1972 | క్షామ పీడిత ప్రాంతాల కార్యక్రమం (డిపిఎపి) | స్థానీయ దృక్కోణం, ప్రాదేశిక చొరవ |
| 1973 | డా.బి.ఎస్.మిన్హాస్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ | సమగ్ర దృక్కోణ ప్రాధాన్యత, బలహీన వర్గాలకు స్థిర ఉపాధి, ఆదాయ అవకాశాలపై దృష్టి |
| 1977-78 | ఎడారి అభివృద్ధి కార్యక్రమం (డిడిపి) | ఎడారి ప్రక్రియను నియంత్రించడం |
| 1982 | డా. ఎం.ఎస్. స్వామినాథన్ నేతృత్వంలో డిపిఎపి, డిడిపి కార్యక్రమాలపై టాస్క్‌ఫోర్స్ | ఆదాయ మార్గాల పెంపు, మౌలిక సదుపాయాలు ప్రాధాన్యతతో కూడిన పథకాల (ఉదా. శీతలీకరణ కేంద్రాలు) కు మినహాయింపు. భూమి ఆధారిత మౌలిక వనరులకు ప్రాధాన్యత. వాటర్‌షెడ్ ఆధారిత ప్రణాళికలు. ప్రాంతీయ అభివృద్ధి దృక్కోణాల స్థానే లబ్దిదారుల ప్రయోజనం ప్రాధాన్యతా ప్రణాళికలు అన్ని వర్గాల రైతులకు సబ్సిడీలు |
| 1987 | సెంట్రల్ సాంక్షనింగ్ కమిటి (సిఎస్‌సి) | భూ, నీటి సంరక్షణ, భూమి అభివృద్ధి, అడవుల పెంపకం, బీడు భూముల అభివృద్ధికి ప్రాధాన్యత. విభాగపరమైన అమలు, వికేంద్రీకరణ ప్రయత్నాలు |
| 1994 | డిపిఎపి, డిడిపిలపై సాంకేతిక కమిటి | ప్రజల భాగస్వామ్యంతో కూడిన సమగ్ర వాటర్‌షెడ్ అభివృద్ధి ప్రణాళికలకు ప్రాధాన్యత |

# ప్రణాళిక తయారు చేయటంలో ప్రధానంగా మూడు దశలుంటాయి

## 1. వాటర్‌షెడ్‌ను అర్థం చేసుకోవటం

- ★ ప్రజల్లో ఏయే వర్గాలవారున్నారు, వారి బతుకుతెరువులేమిటి,
- ★ ఎలాంటి వనరులు అందుబాటులో ఉన్నాయి, వాటికి ప్రజలకు వున్న సంబంధాలేమిటి, అక్కడ వున్న సమస్యలేమిటి,
- ★ వాటి పరిష్కారాలేమిటి అన్న అంశాలు ఆయా ప్రాంతాలను బట్టి మారుతుంటాయి. ఈ అంశాలను సరిగ్గా అర్థం చేసుకోగలిగితేనే
- ★ సమస్యలకుతగ్గపరిష్కారాలతోపాటుఅభివృద్ధికిఅవసరమైనప్రణాళికలురూపొందించుకోగలుగుతారు. అది ఆ ప్రాంత ప్రజలు మాత్రమే చేసుకోవాలి.
- ★ ప్రణాళికా విధానాన్ని, వాటర్‌షెడ్ కార్యక్రమాన్ని ప్రజలు అవగాహన చేసుకుంటే తామే స్వయంగా కార్యక్రమాన్ని చేసుకోవడానికి సంసిద్ధులవుతారు. దీంతో ప్రజలలో కార్యక్రమ పద్ధతులపై అవగాహనతో పాటు, ఆత్మవిశ్వాసం, సరైన కట్టుబాట్లు ఏర్పడతాయి.

## 2. ప్రజలను సంఘటితం పర్చటం

భాగస్వామ్య ప్రణాళికలకు చిన్న సంఘాలు తమంతటతాము ప్రణాళికలు చేసుకుంటూ, బతుకుతెరువు అవసరాలు తీర్చుకోవాలంటే ముందు వారు సంఘటితం కావాలి. దానికోసం గుర్తించిన ప్రాంతంలో వనరులపై ఆధారపడిన వారు (మహిళలతో సహా), వనరులు లేని పేదలు సంఘటితమవ్వాలి. చిన్న, చిన్న సంఘాలుగా తయారు కావాలి. ఈ సంఘాలు ప్రజల అభివృద్ధికి పునాదులవుతాయి.

## 3. వనరుల అభివృద్ధికి కార్యచరణ ప్రణాళికను తయారు చేయటం

ఎంచుకున్న ప్రాంతంలో ఉత్పత్తి, వినియోగం తీరుతెన్నులను, సమస్యల్ని, అవకాశాల్ని సంఘం సభ్యులతో కలిసి చర్చించి అర్థం చేసుకోవాలి. ఈ సమస్యలను పరిష్కరించడానికి, అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సంఘాలు కావాల్సిన ప్రణాళికలను తయారుచేసుకోవాలి. వనరుల వినియోగం, పంపిణీ, మరమ్మతు, నిర్వహణ, యాజమాన్యాలకు సంబంధించి అన్ని అంశాలు చర్చించి నిర్ణయాలు తీసుకుని ప్రణాళికలో భాగం చేయాలి.